# మాయా బజార్

## సత్యనారాయణ సాహు

పాతపేపర్లన్నీ తిరగేస్తున్నాడు రామం.

తన స్నేహితుడు నిరుద్యోగి క్రిష్ణారావు చెప్పిన ఆ బ్యాంక్ రిక్రూట్ మెంట్ అడ్వర్ టైజ్ మెంట్ కోసం గాలిస్తున్నాడు. లైబ్రరీలో నిశ్శబ్దం తాండవిస్తోంది, జనం లేక. ఈ ఒక్క శాల్తీ కదిలితే లైబ్రరీ మూసి వెళ్ళిపోవాలనుకుంటున్నాడు, పక్కనే కునుకు పాట్లు పడుతున్న లైబ్రేరియన్— అఫ్ కోర్స్ లైబ్రరీ మూయటానికి ఇంకా అరగంటకు పైగా వ్యవధి ఉన్నా—

రామం ఒక పేజీ దగ్గర ఆగిపోయాడు. తను కోరుకున్న బ్యాంక్ వారి సింబల్ చూసి-

కాని అది రిక్రూట్ మెంట్ అడ్వర్టైజ్ మెంట్ కాదు

"మీసొమ్మును మా దగ్గర డిపాజిట్ చెయ్యండి. మీరు ఈనాడు మావద్ద దాచిన సొమ్మును పదేళ్ళకు (సుమారుగా) మూడు రెట్లు చేసి మీ చేతుల్లో ఉంచుతాం. మీ అమ్మాయి పెళ్ళికి అక్కరకు వస్తుంది" అని ఆ ఫలానా బ్యాంక్ వారు ప్రకటనతో బాటు ప్రక్కనే ఒక అందమైన పెళ్ళి కూతురు ఫొటో కూడా వేశారు.

అయితే ప్రకటన చూసిన రామంకు తీరని సందేహం దొలిచేసింది - వరకట్నాన్ని నిషేధించాం అని ఒకవైపు ప్రభుత్వం, మరొకవైపు స్త్రీజనోద్ధరణ సంఘాలు ఎలుగెత్తి చాటుతుంటే, బాధ్యతగల ఈ బాంక్ వారు అమ్మాయి పెళ్ళి కోసమని డబ్బు దాచుకోమంటున్నారేమిటా అని జుట్టు పీకేసుకున్నాడు.

కాని ఈ సంఘసంస్కరణ ఉపన్యాసాలు ఉపన్యాస వేదికల వరకున్నా, చట్టాలు న్యాయస్థానం నాలుగుగోడల వరకే పరిమితం అన్న సత్యాన్ని అందరు ఎరుగుదురనే నిజం రామంకు ఇంకా తెలియదు.

ఎలాగైతేనేం, లైబ్రరి మూసే లోగా తన పని సాధించుకొని బయటపడ్డాడు రామం.

బ్యాంకులో తమ పనుల కోసం అడుగు పెట్టే వాళ్లు ఖరీదైన మనుష్యులే గనుక మిగతా అన్ని వ్యవహారాలు కూడ ఆ ఖరీదులోనే ఉండాలన్నట్టుగా దరఖాస్తుతో పాటు యాభై రూపాయల డ్రాఫ్ట్ జత చేస్తే తప్ప అభ్యర్థి అర్హతను పరిగణింపబడదు అన్న బ్యాంకి వారి నిబంధనను బుద్ధిగా పాటించాడు మన రామం.

కాలచక్రం ఆరు నెలలు గిర్రున తిరిగింది. ఈ ఆరు నెలలలో జరిగిన కథ మామూలే.

రామం రిటెన్ టెస్ట్ వ్రాయటం - మా ఆఫీసుల్లో పనులెంత నిదానంగా చేస్తామో, మా రిక్రూట్ మెంట్ పద్ధతి కూడా అలాగే ఉంటుందని పరీక్ష రాసిన ఐదున్నర నెలలకు ఇంటిమేషన్ వచ్చింది ఆ బ్యాంకు హెడ్డాఫీసు నుండి!

కవరు తెరవడానికి రామం చేతులు వణికాయి. కవరును రామం తండ్రి చేతిలో పెట్టాడు.

ఆయనకూ ఆతృత ఎక్కువగానే ఉన్నా



తెరిస్తే ఎటువంటి వార్త చెప్పాలో-ఇంతకు ముందర చాలాసార్లు అనుభవము అయ్యింది కాబట్టి ఆయన కాస్తా ఆ కవరును తన కుమార్తె చేతిలో పెట్టాడు.

ఎట్ట కేలకు కవరు తెరవబడింది!!

అందులో వున్న విషయము ఇంతకు ముందర లాంటిది కాదు.

రాముం రిజెక్‌లో సెలెక్టు అయ్యాడు.

పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారి దయా అంటూ ఇంటర్వ్యూకు హాజరు కావటానికి ఇంకా ఒకటిన్నర రోజుల టైముంది.

నమ్మకం కుదరక మళ్ళీ మళ్ళీ చదివాడు రామం. కవరు మీది ఎడ్రసు చూసాడు. అది తనకుద్దేశింపబడినదేనా అని ఖాయం చేసుకోవటానికి.

తారీకు చూసుకున్నాడు, కంగారుగా ఏప్రిల్ ఫస్టేమోనని,

మరి నిజంగానే రామం రిజెన్‌లో సెలెక్టు అయినాడు.

ఇంటర్వ్యూ హాజరయ్యాడు. హాజరవ్వ డమేమిటి ఇంటర్వ్యూ బాగానే చేసాడు.

పగలు తర్వాత రేయిని, రేయి తర్వాత

పగటిని అతి కష్టం మీద ఈడ్చుకుంటూ కాల చక్రం నెల రోజులు తిరిగింది.

ఒక పగటి పూట పిడుగులాంటి వార్తతో తండ్రి దగ్గరకు చేరాడు రామం.

"నాన్నా—ఇంటర్వ్యూ కేవలం ఫార్మల్ అట—సెలెక్షన్ కోసం వేరే ప్రయత్నాలు చేసుకోవాలట"

"ఈ విషయం నీకెవరు చెప్పారు?"

"ఎవరు చెబితే యేం గని పోస్టింగ్‌కి పదివేలు రేటు పెట్టేశారట"

"ఛ ఛ నేను నమ్మను. లంచాలు తీసుకొని ఉద్యోగాలివ్వటమనే జాడ్యం ఇంకా బ్యాంకుల్లోకి ప్రాకలేదు రామం. తప్పుడు సమాచారం విని ఉంటావు."

"లేదు నాన్నగారు—గతసారి రిక్రూట్‌మెంట్‌లో పదివేలు ఇచ్చినతనే చెప్పాడు. అఫ్‌కోర్స్ అతని ట్రయల్స్ ఫెయిలవ్వటం వలన అతని సొమ్ము అతనికి వాపస్ వచ్చేసిందట."

"అలాగా! అయినా లంచం ఇచ్చి ఉద్యోగం సంపాదించే స్థితికి మనం దిగజారి పోవద్దు" అని అంతటితో ఆ సంభాషణకు ముగింపు పాడేశాడు. నీతీ నిజాయితీని నమ్ముకొని ముక్కు సూటిగా గవర్నమెంటు ఆఫీసులో ఆఫీసరు ఉద్యోగం వెలిగించి, రిటైరై—సర్వీసులో నుండి రిటైరయినా, ఈతి బాధల నుండి విశ్రాంతి పొందక ప్రెస్ ఆఫీసులో నూట యాభై రూపాయలు జీతం తెచ్చే పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్న నిజాయితీల వాసుదేవరావు అని పేరు పొందిన— రామం తండ్రి.

అంతవరకు చాటుగా ఉండి అంతా వింటున్న రామం అమ్మగారు రంగ ప్రవేశం చేస్తూ—"నెలకు ఆరు వందల రూపాయల జీతం వచ్చే ఉద్యోగం కోసం ముష్టి పది వేలు లంచం అడుగుతున్నారంటే— మరి అడగరూ? ఈయనలాగా అందరూ మడిగట్టుకొని కూర్చోరు కదా" అని తన అక్కసు అంతా వెళ్ళ గ్రక్కుకుంది.

ఇదే అదననుకొని "అది కాదమ్మా ఉద్యోగం వస్తే మనకు పదివేలు ఖర్చవుతుంది. లేకపోతే మన డబ్బు మనకు వచ్చేస్తుందట కూడా" అని తల్లి వైపు ఆశగా చూశాడు రామం.

రామంకు ఉద్యోగమొస్తే తన కూతురితోపాటు పదివేలు సమర్పించటానికి సిద్ధంగా ఉన్న తన తమ్ముని గూర్చి అప్పటికే ఆలోచనలు చేస్తున్న రామం తల్లి, వచ్చిన అవకాశాన్ని రెండు విధాలుగా వాడకొనదల్చి, ప్రక్క ఊర్లో ఉన్న తమ్ముడు దగ్గరకు ప్రయాణం కట్టింది కొడుకుతో సహా.


ఉద్యోగం రాక పోయినట్లయితే డబ్బు తిరిగి వచ్చేస్తుంది - అడ్వాన్సుగా వెయ్యి రూపాయలు యిస్తే చాలు. అనే నిబంధనలు నచ్చాక రామం మామగారు, తన వియ్యంకుడికి తెలియకుండా రంగంలోకి దిగారు.

(మేన) మామ, (మేన) అల్లుడు ఎకాఎకి ఆ బ్యాంకు కార్యాలయం వెలసిన నగరం చేరుకున్నారు.

ఎలాగైతేనేం రామం దగ్గర స్టాకు ఉన్న సమాచారం సహాయంతో మధ్యవర్తి గుర్నాధం వద్దకు చేరుకున్నారు.

అంతకు ముందర రిక్రూట్‌మెంట్స్‌లో తను ఎవరెవరికి ప్రయత్నం చేయగా సెలెక్ట్ అయ్యింది- ట్రయల్స్ ఫెయిలవ్వగా ఎవరెవరికి డబ్బు వాపసు ఇచ్చినది ఏకబిగిన ఏకరువు పెట్టి వెయ్యి రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నాడు గుర్నాధం.

"యేమిటో ఇక్కడ డబ్బు పుచ్చుకోనేది, అక్కడ మీ పని కోసం ఈ మొత్తాన్ని సమర్పించుకునేది నా చెయ్యే అయినా నాకు ఇందులో వచ్చేది టెన్ పర్సెంట్ మాత్రమే, ఇచ్చిన వాళ్ళు బాగానే ఉంటారు. పుచ్చుకొనే వాళ్ళు బాగానే ఉంటారు. కథ నడిపే నాదే ఈ రిస్కు అంతా—అం బై ది బై దయ చేసి ఈ విషయం బయటకు పొక్కనివ్వకండి: మరేం లేదు. మీ సెలెక్షన్ దెబ్బ తింటుంది. అఫ్ కోర్సు మీ డబ్బు మీకు అందుతుంది గాని పని జరుగదు." అని గుర్నాధం వ్యాపార నిబంధనను నొక్కి




మరీ చెప్పా.

ఈ మాటల వలన గుర్నాథం లెక్కైన మనిషిగా చేస్తున్నది అవినీతి అయినా నీతివంతంగా జరుపుకొస్తున్న పెద్ద మనిషిగా కనబడ్డాడు—మామ అల్లుళ్ళకు.

ఫలితం టెలిగ్రాం ఇస్తామన్నాడు గుర్నాథం. "స్టార్టు" అని టెలిగ్రామిస్తే పని జరిగింది అడ్వాన్సు గాక మిగతా డబ్బు వెంటనే పట్టుకొని వస్తే పోస్టింగ్ ఆర్డర్సు రిలీజవుతాయి యనిన్నూ

"రిగ్రెట్" అని ఇస్తే-పని జరుగలేదు-వాపసు చేస్తున్న అడ్వాన్సుసొమ్ము MO గా తీసుకొస్తున్న పోస్ట్ మాన్ కోసం ఎదురు చూడమనీన్నూ—తను ఇవ్వబోయే టెలిగ్రామ్ కోడ్‌లను డీకోడ్ చేసి చెప్పాడు గుర్నాథం.

మామా అల్లుళ్ళిద్దరూ ఎవరూరు వారు చేరుకున్నారు.

ఇటువంటి ప్రయత్నమే తమ ఆఫీసులో కొత్తగా చేరిన శామ్యూల్ చేస్తూ, అడ్వాన్సుగా ఇవ్వడానికి వెయ్యి రూపాయలు తన దగ్గిర అప్పుగా తీసుకున్నప్పుడు, రామం మామగారి మనసు కుదుటపడింది—తన అల్లుడికోసం ఫైనాన్స్ చేసిన వెయ్యిరూపాయిలు పోదని కాకపోయినా—పోతే తనతోపాటు పడ్యాటానికి ఇంకొకడు దొరికాడని.

రెండు నెలలు పోయిన తర్వాత ఒక రోజున శామ్యూల్ తన సీటు వద్దకు వచ్చి "సారీ గురూగారూ—మీ వెయ్యి రూపాయలు వారం రోజుల్లో ఇచ్చేస్తాను—నేను తీసుకున్న పని జరుగలేదు" అని అంటూ—"రిగ్రెట్" అనే పొడి అక్షరాలతో మన్న టెలిగ్రాము చూపించాడు.

తన మేనల్లుడి సంగతి యేమైందా అని, ఆఫీసు మూయటానికి గంటన్నర ముందే ఇంటికి చేరుకున్న రామం మామగారు—రామం తన కూతురితో మాంచి హుషారుగా కబుర్లు చెబుతున్న వైనాన్ని చూసి మనసుని కుదుట పెట్టుకున్నారు.

ఆ మరునాడే మామ అల్లుళ్ళు గుర్నాథం వద్దకు వెళ్ళి కృతజ్ఞతలతో పాటు, సెలెక్షన్ విషయం రూఢీ చేసుకొని, ఆ మిగిలిన తొమ్మిది వేల పైకాన్ని సమర్పించు

కొని వస్తారు అందులో మనకొచ్చిన కేండిడేట్స్‌లో ఎవరెవరు సెలెక్ట్ అయ్యారో వాళ్ళకి స్టార్ట్ టెలిగ్రాములు, ఫెయిలయిన మన కేండిడేట్స్‌కి రిగ్రెట్ టెలిగ్రాములు కొట్టేస్తాను వాళ్ళకు ఇంటమేషన్లు అందే లోగా మన టెలిగ్రాములు ముందరే అందుతాయి కాబట్టి మనమే వాళ్ళను ఇంటర్వ్యూలో నెగ్గించామని - కొందరు టెలిగ్రామ్ అందగానే-కొందరు అప్పాయింట్‌మెంట్ లెటర్ అందాక కన్‌ఫర్మ్ చేసుకొని వస్తారు కొందరు వెయ్యి ఇచ్చాం కదా మిగిలింది ఎగనామం పెడితే యేం చేస్తాడా అని అసలు రారు. వాళ్ళు మన కంటే తెలివైన వాళ్ళనుకో.

సెలెక్ట్ అయినవాళ్ళలో ఒకరిద్దరు పైకము మనకు ముట్టజెప్పగానే తప్పిపోయిన మన సోదరులకు ఆ అడ్వాన్సు సొమ్ము మన టెలిగ్రాము మరియు M.O. కమీషన్ మినహాయించి మిగిలిన సొమ్ము M.O. చేస్తాము. అందుకే ఒక్కొక్కసారి వీళ్ళ అడ్వాన్సులు రిటర్న్ చేయటానికి పదిహేను ఇరవై రోజులుకూడా పట్టేస్తుంది."

"నీ మొహం చూస్తుంటే నాకంటె తెలివిగా ఏదో ఆలోచిస్తున్నట్టున్నావే - ఈ అడ్వాన్సు సొమ్ము మాత్రం ఎందుకు రిటర్న్ చేయాలి అని-అవునా? అక్కడే వుంది కిటుకు మన నిజాయితీమీద ప్రజలకు గురి యేర్పడుతుంది. మన నిజాయితీగూర్చి చిలవలు పలవలుగా చెప్పుకుంటూ ఈ ఫెయిలయిన తమ్ముళ్ళంతా మన వ్యాపార ప్రచారానికి ముమ్మందు పనికొస్తారు చెప్పానుగా ముందరే. ఇదీ వ్యాపారమని. దీనికి గుడ్‌విల్ అవసరము ప్రచారంకూడ అవసరం మరి

పోతే ఇందులోకూడా కొద్దిగా ఖర్చులు లేకపోలేదు వచ్చిన సొమ్ములో టైపిస్ట్ కూర్మారావుగాడికి నాలుగో వాటా ఇవ్వాలి. వచ్చినవాళ్ళకు-వాళ్ళు మనకు బేరం యిచ్చినా యివ్వకపోయినా మర్యాదలు. ఇదీ మన వ్యాపారం. ఎప్పుడైనా మన గుట్టు రట్టయితే అడ్వాన్సులతో మకాం మార్చి వేరే ఇటువంటి బిజినెస్ పెట్టుకుంటాం."

"అదిగో అప్పుడే పట్టుబడిపోయినట్లు వెర్రిమొహం పెట్టెయ్యకు. మనం పట్టుబడాలంటే ఎంత కథా కమామీషు జరగాలి? ఎవరో ఒకరు మనగూర్చి కంప్లెయింట్ చెయ్యాలి. మళ్ళీ సరియైన ఆధారాలతో పట్టుకోవాలి ఆ తర్వాత కోర్టులు సాక్ష్యాలు వగైరా అన్నీ ఉన్నాయా?

అసలు మనమీద కంప్లెయింట్ పెట్టేవాడెవడు? మనం ఎవరి దగ్గిరైతే మొత్తం సొమ్ము తీసుకుంటున్నామో వాడు ఉద్యోగంలో చేరి బ్రహ్మాండంగా పన్జేసుకుంటుంటాడా? వాడికి మనగూర్చి ఆలోచించే తీరికగాని, అవసరముగాని వుండవు. వాడు ఇచ్చిన సొమ్మువలన పని జరిగిందా లేదా అన్నదే చూస్తాడుగాని తీసుకున్నవాడు చేయించాడా లేదా? అని ఆలోచించడు. ఇక సెలెక్షన్‌లో ఫెయిలైన వాడికా? అడ్వాన్సు సొమ్ము వాపస్ చేస్తాం గనక వాడు నెక్స్ట్ టైమ్ బెటర్‌లక్ అనుకొని కిమ్మనకుండా ఊరుకోవటమే కాక మన వ్యాపారం గూర్చి మనం నియమించని ప్రచార సాధకుడుగా మనకే సహాయం చేస్తాడు

అయితే ఈ వ్యాపారం ఎంతవరకు సమంజసమైనదనే ప్రశ్నకు నా వినయపూర్వకమైన సమాధానం ఇదీ-కోట్లుకోట్లు తమ వ్యాపారాల్లో లాభాలు గడిస్తున్న పెద్దపెద్ద కంపెనీలు తమ ఆఫీసుల్లో పన్జేయటానికై ఉద్యోగులను నియామకము చేయటానికి అగు ఖర్చు తమకు సంబంధించిందే అయినా "అప్లికేషన్ ఫీజ్" అనే పేరుతో పెద్ద మొత్తాలనే నిరుద్యోగులవద్ద గుంజుతున్న వ్యాపారం-తనకున్న మెరిట్ వలన కాక తనకున్న డబ్బును ముడుపుపెట్టి ఉద్యోగాలను కొనుక్కోవాలనుకునేవాళ్ళ వ్యాపారం-కట్నానికీ-పెళ్ళికీ, పెళ్ళికీ-ఉద్యోగానికి ముడిపెట్టబడిన వ్యాపారం-ఈ అన్ని వ్యాపారాలు యే కోవలోకి వస్తాయో-నా వ్యాపారం అంతే. ★